తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
బుధవారం
19 నవంబర్ 2025
పేజీలు : 8
Follow :

# కొనుగోలు కేంద్రం ఆకస్మిక పరిశీలన

**కొనుగోలు కేంద్రాలకు తరలించిన వరి ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేయాలి ఆర్డీవో వేణుమాధవ్**

**కాంటలు వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన బిల్లులకు తరలించాలి**

**ధాన్యం మ్యాచర్ ను పరిశీలించిన ఆర్డిఓ**



**పెన్ పహాడ్ నవంబర్ 18 (జనంసాక్షి) :** కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యాన్ని వెంట వెంటనే కాంటాలు వేసి కేటాయించిన మిల్లులకు తరలించాలని ఆర్డిఓ వేణుమాధవరావు తెలిపారు మంగళవారం మండల కేంద్రంలో చీదెళ్ల పిఎసిఎస్ ఆధ్వర్యంలో

**మిగతా 2లో**

# జాతీయ స్థాయి షాట్ పుట్‌లో ఎంపికైన నిత్యశ్రీ

**నిత్యశ్రీ ని అభినందించిన న్యూ డైమన్షన్ ఉన్నత పాఠశాల యాజమాన్యం**



**భువనగిరి , నవంబర్ 18 (జనంసాక్షి)** భువనగిరి పట్టణ కేంద్రంలోని న్యూ డైమెన్షన్ ఉన్నత పాఠశాల 8 వ తరగతి విద్యార్థి నిత్యశ్రీ 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2025రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ 14నుండి 16వరకు నిర్వహించారు. ఈ అథ్లెటిక్స్ విభాగం లో షాట్ పుట్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ జాతీయ స్థాయిలో జూనియర్ కేటగిరికి ఎంపిక కావడంతో పాఠశాల యాజమాన్యం , తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు , తోటి విద్యార్థులు అభినందించారు . ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్ పులిమామిడి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ షాట్ పుట్ లో రాష్ట్ర స్థాయిలో మెరుగైన ప్రతిభ ప్రదర్శించి జాతీయ స్థాయిలో ఎంపిక అయిన మా పాఠశాల విద్యార్థి నిత్యశ్రీ భవిష్యత్ లో మంచి క్రీడాకారిణిగా ఎదగాలని కోరుకున్నారు . మా పాఠశాల తరుపున నిత్యశ్రీ కి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు . మధ్యప్రదేశ్ లో జరగనున్న జాతీయ స్థాయి షాట్ పుట్ పోటీల్లో విజేతగా నిలిచి యాదాద్రి జిల్లాకి మా పాఠశాల కి పేరు తేవాలని కోరారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సూచిత్ర సుభాష్ రెడ్డి , ప్రధానోపాధ్యాయులు రూపాలి బిదారి , స్పోర్ట్స్ ఇంచార్జ్ విష్ణు రెడ్డి , పి ఈ టి లు నరేష్ , లక్ష్మీ , పాఠశాల కోచ్ బృందం , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

## ప్రాణదాత (డా. విజయ్ కుమార్) కు

# జన్మదిన శుభాకాంక్షలు



గుండెపోటుతో కుప్పకూలిన వ్యక్తిని సిపిఆర్ ద్వారా ఓ వ్యక్తి నిండు ప్రాణాన్ని కాపాడి, అందరితో శభాష్ అనిపించుకొని, ఆ కుటుంబం పాలిట దేవుడైన డాక్టర్ మద్ది విజయ్ కుమార్ (వినాయక హాస్పిటల్ దేవరకొండ) పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్ఎంపీ డాక్టర్లు సయ్యద్ అక్బర్, ఎర్ర బిక్షపతి వారికీ శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం వారు మాట్లాడుతూ డాక్టర్ విజయ్ కుమార్ వెనుకబడిన గిరిజన ప్రాంత ప్రజలకు తన అమూల్యమైన సేవలందిస్తూ, నిరుపేదలకు అందుబాటులో ఉండే విధంగా అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయికి ధీటుగా వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు. పట్టణంలో వైద్య వృత్తి కత్తి మీద సాములా అయిందని, వెనుకబడిన గిరిజన ప్రాంతంలో ఇలాంటి గొప్ప డాక్టర్లు ఉండడం మనందరం అదృష్టంగా భావించాలని అన్నారు. వీరు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో,మరెన్నో, ఎన్నెన్నో జరుపుకోవాలని,వీరి శేష జీవితం సంపూర్ణ ఆయురారోగ్యాలతో సాగాలని కోరారు.

**జనంసాక్షి , దేవరకొండ**

# కేజీ సేల్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**సూర్యాపేట (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఆల్ బ్రాండ్ సేల్ రూ.999కే కేజీ సేల్ ను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వహకులు సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అన్ని రకాల బ్రాండెడ్ సేల్ ఫ్యాక్టరీ అవుట్ లెట్ కేజీ సేల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వద్ద పురుషులు, మహిళలు, పిల్లలకు కావాల్సిన అన్ని రకాల డ్రెస్ లు లభిస్తాయని తెలిపారు.నాణ్యమైన వస్త్రాలను కేజీ 999 రూపాయలకే లభిస్తాయని అన్నారు.ఈ కేజీ సేల్ ను ఈ నెల 24 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని కోరారు.




## వాటర్ ప్లాంట్ పునరుద్ధరణకై

# ఆర్థిక సహాయం

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు**

**ముచ్చపోతుల శ్రీనివాస్**

**మునుగోడు నవంబర్18(జనంసాక్షి):** మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పూర్వ విద్యార్థి ముచ్చపోతుల శ్రీనివాస్ తాను పాఠశాలకు 2018లో పేద విద్యార్థుల నీటి దహానికై సురక్షితమైన నీటిని అందించాలనే తపనతో సుమారు ఆరు లక్షల యాభై వేల రూపాయల విలువైన మంచినీటి శుద్ధి యంత్రాన్ని పాఠశాలకు బహుకరించారు.తద్వారా విద్యార్థులకు

**మిగతా 2లో**

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**తిరుమలగిరిలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**



**తిరుమలగిరి (సాగర్) నవంబర్ 18 ,(జనంసాక్షి):** మండల కేంద్రంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు కుందూరు జై వీర్ రెడ్డి మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డులో ఇందిర క్రాంతి పథం వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు వరి ధాన్యాన్ని ఐకెపి సెంటర్లలో అమ్ముకొని గిట్టుబాటు ధరతో పాటు, క్వింటాలుకు 500 రూపాయల బోనస్ పొందాలని సూచించారు. తక్కువ ధరకు దళారులకు అమ్మి నష్ట పోవద్దని అన్నారు. అనంతరం మార్కెట్ యార్డులో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చే ప్రభుత్వ కార్యాలయాలకు మంజూరు చేయించిన నాలుగు ఎకరాల స్థలాన్ని పరిశీలించి, స్థలంలో కార్యాలయాల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అల్వాల అడ్డరోడ్డు నుండి రాజవరం వరకు రోడ్డు విస్తరణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని అన్నారు . మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించి , ఇంజనీరింగ్ అధికారులతో పాఠశాల పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో మౌలిక వసతుల సమస్యలపై పాఠశాల అభివృద్ధి కమిటీ ,పూర్వ విద్యార్థుల తో ఆయన మాట్లాడి పాఠశాలలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈయన వెంట ఇన్చార్జి తహసిల్దార్ అనిల్ కుమార్ ,హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ , మండల వ్యవసాయ అధికారి గంటా హర్షిత , ఏపిఎం రాజేశ్వరి, గడ్డం సాగర్ రెడ్డి , శాగం రాఘవరెడ్డి , పసుపులేటి కృష్ణ, పిట్టల కృష్ణ, వెంపటి శ్రీనివాస్ , బాలు నాయక్, లాలూ నాయక్,

**మిగతా 2లో**



# డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ✧సిఐ మన్మధ కుమార్

**చౌటుప్పల్, నవంబర్ 18 (జనంసాక్షి)**
డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిఐ జి.మన్మధ కుమార్ తెలిపారు. పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మంగళవారం మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ అమ్మకాలు, కొనుగోలు, అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టామని మాదకద్రవ్యాలను సరఫరా చేసే వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు,అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందించాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ సమాజానికి పెను ముప్పుగా మారుతున్నాయన్నారు.ప్రతి పౌరుడు ఈ పోరాటంలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోయువకులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవి లో అసిస్టెంట్ కుక్స్ దరఖాస్తుల స్వీకారణ

**దేవరకొండ, నవంబర్ 18(జనంసాక్షి)**
దేవరకొండ మండలం పెంచికల్ పహాడ్ లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్స్ (2) నియమానికి మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ మాతృనాయక్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అసిస్టెంట్ కుక్కు భర్తీకి ఈనెల 19 నుండి 21వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఏడవ తరగతి ఉత్తీర్ణత పొందిన పత్రాలు మార్కుల మెమో మరియు, వంటలలో అనుభవం కలిగిన ప్రతులను అర్హత గల మహిళ అభ్యర్థులు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఉరి వేసుకుని వివాహితుడు ఆత్మహత్య

**చౌటుప్పల్, నవంబర్ 18 (జనంసాక్షి)**



కుటుంబ కలహాలతో తీవ్ర మనస్థాపం చెందిన ఓ వివాహితుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణ కేంద్రానికి చెందిన సయ్యద్ రఫీ (27)కి ఐదు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఇతనికి ఇద్దరు కుమారులు ఉన్నారు. రఫీ కొంత కాలంగా కుటుంబ కలహాల కారణంగా మనస్థాపానికి గురవుతున్నాడు. ఆ క్రమంలో మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో రఫీ తన నివాసంలోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి సయ్యద్ షర్ఫుద్దీన్ ఫిర్యాదు మేరకు ఎస్సై రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేటి నుండి పత్తి కొనుగోళ్లు ప్రారంభం

## చండూర్ వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ కత్తుల రవి

**మునుగోడు నవంబర్18 (జనంసాక్షి):**
రేపటి(బుధవారం) నుండి పత్తి కొనుగోళ్లు ప్రారంభం కానున్నట్లు చండూరు వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ కత్తుల రవి తెలిపారు.నల్లగొండ జిల్లా చండూర్ మార్కెట్ పరిధిలోనున్న జిన్నింగ్ మిల్లుల యాజమాన్యం ఈ నెల 19నుండి నుండి పత్తి జిన్నింగ్ మిల్లుల వద్ద సిసిఐ యంత్రాంగం పత్తి కొనుగోళ్లు జరుపుతామని తెలిపారు.రైతులు ఎవరైనా సిసిఐ కి పత్తి అమ్ముకోవాలంటే వెంటనే స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు.రైతులు ఈనెల ముందుగానే స్లాట్ బుక్ చేసుకున్న తేదీలను రద్దు చేసుకొని వెంటనే 19వ తారీకు నుండి స్లాట్ బుకింగ్ చేసుకొని పత్తిని మిల్లుల వద్దకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

# దేశంలో ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి

## ○ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో మత విద్వేషాలు : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**కొండమల్లేపల్లి, నవంబర్ 18 (జనంసాక్షి):**
ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు, బిజెపి, ఆర్ఎస్ఎస్ పార్టీలు మతోన్మాదాన్ని, అల్లర్లను సృష్టిస్తూ దేశంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ప్రభుత్వ వ్యవస్థలను అణగ దొక్కుతున్నాయని ఎమ్మెల్సీ నెల్లికండి సత్యం ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల బహిరంగ సభ విజయవంతం కోసం ఈనెల 15 నుండి 21 వరకు గద్వాల నుండి ప్రారంభమై కొత్తగూడెం వరకు నిర్వహించే ప్రచార జాతాలను జయప్రదం చేసే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశంలో 1925 డిసెంబర్ 26 ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. బ్రిటిష్ వారి నుండి మన దేశానికి విముక్తి కొరకు సిపిఐ విరోచితమైన పోరాటాలు చేసిందన్నారు. దౌర్జన్యాలు, దోపిడి, వెట్టి చాకిరి నుండి ప్రజలకు విముక్తి చేయుటకై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు గ్రామాలలో భూస్వాములు దొరల ఆగడాల నుండి ప్రజలకు విముక్తి కల్పించి భూమిలేని పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సిపిఐ పార్టీది అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి నాయకులు స్వాతంత్ర సమరయోధులుగా, దేశభక్తి నాయకులుగా తమకు తామే ఊహించుకుని ప్రజాస్వామ్య విలువలను దిగజారుస్తున్నారని విమర్శించారు. దేశంలో ఆర్థిక దోపిడీ జరుగుతుందని, పౌర స్వేచ్ఛలు, పత్రికా స్వేచ్ఛలు, ప్రతిపక్ష నాయకుల గొంతుకులను అణచివేస్తున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వంలో నిరుద్యోగము రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని, యువత ఉన్నత చదువులు చదువుకొని సాధారణ జీవితం గడుపుతున్నారని అన్నారు. అధికారం లేకుంటే తెల్లారేసరికి పార్టీలు మారే నాయకులు ఉన్న ప్రస్తుత రోజుల్లో సిపిఐ కార్యకర్తలు పార్టీలు మారకుండా సమాజం కోసం భూమి కోసం భుక్తి కోసం ప్రజల సమస్యలపై పోరాడుతున్నామన్నారు. డిసెంబర్ 26 ఖమ్మంలో లక్షలాది మందితో జరగబోయే భారీ బహిరంగంగా సభకు సీపీఐ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలనరసింహ, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. అంజయ్య నాయక్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తూమ్ బుచ్చిరెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జగన్, మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, సహాయ కార్యదర్శి శేఖరాచారి, జయరాములు, సుదర్శన్ రెడ్డి, ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు రామస్వామి, కల్లు చరణ్ రెడ్డి, పన్నాల శ్రీనివాస్, సోంలా నాయక్, వెంకటయ్య సొమ్ల, సీపీఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ పునరుద్ధరణకై ఆర్థిక సహాయం

శుద్ధమైన తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు,నేడు వాటర్ ప్లాంట్ మరమ్మతుల కోసం పాఠశాలను సందర్శించి మరమ్మతులకు అవసర మైనటువంటి పదివేల రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే బాల ప్రసాద్ కి అందజేశారు.ఈ సందర్భంగా ముచ్చపోతుల శ్రీనివాస్ మాట్లాడుతూ తన తల్లిదండ్రులైన ముచ్చపోతుల మారయ్య,రాములమ్మ జ్ఞాపకార్థం వారి పేరున బహుకరించానని ఈ వాటర్ ప్లాంట్ ను పాఠశాల విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ దాతలు పాఠశాల విద్యాభివృద్ధికి సహకరించాలని కోరుతూ వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ మరమ్మతులకై పదివేల రూపాయలు సమకూర్చిన ముచ్చపోతుల శ్రీనివాస్ కి పాఠశాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు దేవి శెట్టి వెంకటేశ్వర్లు,శిరసవాడ చంద్రం,వెంకట్ రెడ్డి,కలీం, అన్నపురెడ్డి, రత్నయ్య, ఉపేందర్,సిఆర్పి సతీష్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రం ఆకస్మిక పరిశీలన

ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించి మాట్లాడారు. ప్రతిరోజు రైతులు తరలించిన వ ధాన్యాన్ని మ్యాచర్ చూసి 17 శాతం లోపు తేమ ఉన్న ధాన్యాన్ని కాంటాలు వేయాలని ఆదేశించారు. అదేవిధంగా రైతులు తమ ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, భూమి పట్టాదారు పాస్ బుక్ జిరాక్సను నిర్వాహకులకు వెంటనే అందిస్తే బిల్లులు త్వరగా చెల్లించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. రైతుల ధాన్యం కాంటాలు వేసేటప్పుడు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా సీరియల్ ప్రకారం ధాన్యాన్ని కాంటలు వేసేల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం తరలించే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రతి కొనుగోలు కేంద్రంలో మంచినీటి, విద్యుత్ సౌకర్యాలతో పాటు వర్షం వచ్చినప్పుడు ధాన్యం తడవకుండా టర్బలిన్ పట్టాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దారావతు లాలు నాయక్, పిఎసిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...




## సీపీఐ ప్రచార జాతను జయప్రదం చేయాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సీపీఐ 100 వసంతాల ముగింపు ఉత్సవాలను జయప్రదం కోసం చేపట్టిన సీపీఐ ప్రచార జాత ఈ 24న సూర్యాపేటకు రానున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మబిక్షం భవనంలో పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.భారతగడ్డపై వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అని అన్నారు.100 వసంతాలు పూర్తి చేసుకుని దేశ స్వాతంత్రంలో ప్రాణ త్యాగాలు చేసి, అనేక ప్రజా సంఘాలను దేశవ్యాప్తంగా నిర్మించి వారి హక్కుల కోసం ముందుండి పోరాడి సాధించుకున్న చరిత్ర కలిగిన పార్టీ తమదన్నారు.నిజాం నిరంకుశ సర్కారుకు వ్యతిరేకంగా పోరాడి,తెలంగాణ కోసం నాలుగు వేల మంది అమరులై,10 లక్షల ఎకరాల భూమిని పంచి, 3 వేల గ్రామ స్వరాజ్యాలు సాధించిన పార్టీ సిపిఐ అని గుర్తు చేశారు.రాజాభరణాల రద్దు, భూసంస్కరణ చట్టాలు,18 సంవత్సరాలకు ఓటు హక్కు, అందరికీ విద్య,వైద్యం కోసం పోరాటాలు చేసి సాధించుకొని, కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిందన్నారు.ఈ ప్రచార జాతలో జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలిఉల్లా ఖాద్రీ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డిజి నరేంద్ర ప్రసాద్ రానున్నట్లు తెలిపారు. వారికి ఘన స్వాగతం పలికి సీపీఐ ప్రచార జాతను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, ఎండి పాషా, రేగటి లింగయ్య, పెండ్ర కృష్ణ, దంతాల పద్మరేఖ తదితరులు పాల్గొన్నారు.

# భారత గడ్డపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 ఏళ్ల ప్రస్థానం

**○డిసెంబర్ 26న,ఖమ్మంలో 100 ఏళ్ల ముగింపు ఉత్సవాలు**

**○లక్షలాది మందితో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి..**

**○సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి**



పేదల పక్షాన నిరంతరం పోరాడేది భారత కమ్యూనిస్ట్ పార్టీ మాత్రమేనని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 1925 డిసెంబర్ 26న,ఆవిర్భవించి నేటికీ భారత గడ్డపై 100 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 26 న,ఖమ్మంలో లక్షలాది మందితో జరిగే సిపిఐ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని పల్లా వెంకట్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సీపీఐ వందేళ్ల చరిత్రను ప్రజానీకానికి చాటెందుకు,100 ఏళ్ల ముగింపు సభ విజయవంతానికి ఈనెల 15 న, గద్వాల్ లో ప్రారంబమైన బస్సు జాత మంగళవారం దేవరకొండ మండల కేంద్రానికి చేరింది.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు జాతాకు డప్పులు, బాణాసంచారతో పెద్ద ఎత్తున స్వాగతం పలికి,జాతకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల నర్సింహా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ప్రజెంట్ రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్ లను పూలమాలలతో సన్మానించారు. అనంతరం వైష్ణవి పంక్షన్ హాల్ నుండి బస్ స్టాండ్ దగ్గర డాఎం బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీతో వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొట్టమొదటగా గర్జించిన పార్టీ సీపీఐ అన్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల నర్సింహా,సిపిఐ ఎమ్మెల్సీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి లు మాట్లాడుతూ 2014లో ప్రతి కుటుంబానికి 15 లక్షల ఇస్తామని రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ధరలు తగ్గిస్తామని ఏట రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజాకర్షణ నినాదాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి అవేమీ అమలు చేయలేదని దేశంలో ప్రజల మధ్య మత విదేశాలు భావోద్వేగాలు రెచ్చగొడుతూ వరుసగా అధికారం నిలబెట్టుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శులు దేపా సుదర్శన్ రెడ్డి,శ్రీరామదాసు కనకాచారి,నూనె రామస్వామి, వల్లమల్ల ఆంజనేయులు, ఉప్పునుంతల వెంకటయ్య, పల్లా రంగారెడ్డి,బొమ్మ అచ్చయ్య, తిప్పర్తి విజేందర్ రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బుడియాపాక జగన్, మహిళా సమైక్య డివిజన్ కార్యదర్శి లింగంపల్లి అనిత, సిపిఐ మరియు ప్రజా సంఘాల నాయకులు పార్లపల్లి కేశవరెడ్డి కిన్నెర యాదయ్య గంగిడి రాంరెడ్డి పందుల యాదయ్య జూలూరు వెంకట్రాములు నీల వెంకటయ్య మొగిళ్ళ వెంగళయ్య నూనె వెంకటేశ్వర్లు నాగవరం వెంకటేశ్వరరావు సురిగి వినయ్ జూలూరు జ్యోతిబసు కిన్నెర భారీములు వివిధ గ్రామ శాఖ కార్యదర్శులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గాయత్రి యజ్ఞ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**చందంపేట 18 నవంబర్ జనంసాక్షి**



నేరేడుగొమ్ము మండలం పేర్వాల గ్రామంలో మద్దిమడుగు జయరాం గురుస్వామి గారి ఆశీస్సులతో భక్తి, శ్రద్ధలతో నిర్వహిస్తున్న గాయత్రి యజ్ఞ మహోత్సవం కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు యజ్ఞ వేదికను దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురుస్వామి వారు తీర్థప్రసాదాలు అందించి ఎమ్మెల్యే గారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూపేర్వాల గ్రామంలోని హనుమాన్ దేవాలయ అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరిస్తామని భరోసా ఇచ్చారు.ఆలయంలో ప్రహరీ గోడ, రోడ్డు సదుపాయం, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనులు వచ్చే ఏడాదికల్లా పూర్తి చేస్తామని ప్రకటించారు.పేర్వాల గ్రామానికి చేరుకునే రహదారిపై నిర్మాణంలో ఉన్న హై లెవెల్ బ్రిడ్జ్ ని నిర్మిస్తామని తెలిపారు.నేరెడుగొమ్ము నుండి పేర్వాల వరకు కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.అభివృద్ధి పనులపై గ్రామ ప్రజలు వ్యక్తం చేసిన సమస్యలను ఎమ్మెల్యే గారు శ్రద్ధగా విని, అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాంత అభ్యున్నతి, ఆధ్యాత్మిక ప్రాచుర్యానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని చెప్పారు.ఈ మహోత్సవంలో హనుమాన్ స్వాములు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కర్ల రాజేష్ మృతి పై ఆందోళన

**న్యాయం చేయాలంటూ బంధువుల డిమాండ్**

**కోదాడ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత**

**పోలీసుల చిత్రహింసల వలనే**

**చనిపోయారంటూ ఆరోపిస్తున్న బంధువులు**

**కోదాడ( జనం సాక్షి):**

సూర్యాపేట జిల్లా చిలుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రిమాండ్‌లో ఉన్న కర్ల రాజేష్ (30) మృతిచెందిన ఘటనపై స్థానికంగా కోదాడలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.రాజేష్ మృతి పోలీసుల చిత్రహింసల వలన జరిగిందంటూ అతని తరుపు బంధువులు, ఎస్సీ కాలనీకి చెందిన వందలాది మంది ప్రజలు పట్టణ పోలీస్ స్టేషన్‌కు ర్యాలీగా వెళ్లి ఆందోళన చేశారు.ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ. సీఎంఆర్ఎఫ్ చెక్ కేసులో ఈనెల 4వ తారీఖున రాజేష్ ను చిలుకూరు పోలీసులు విచారణకు పిలిచి 10వ తారీఖున రిమాండ్ కు పంపించారని, అంతకుముందు పోలీస్ స్టేషన్లో చిత్రహింసలు పెట్టారని రాజేష్ తరపు బంధువులు ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. 15వ తేదీన హుజూర్ నగర్ సబ్‌జైలుకు తరలించారు. రిమాండ్‌లో ఉండగానే ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించినా వైద్యం ఫలించక మృతి చెందాడు.. అరెస్టు నుంచి రిమాండ్ వరకు రాజేష్‌పై జరిగిన వ్యవహారాలపై పాక్షికత ఉందని వారు ఆరోపించారు.పోలీస్ స్టేషన్ ఎదుట ఉద్రిక్తత నెలకొనగా, డీఎస్పీ అక్కడికి చేరుకుని బంధువులతో చర్చలు జరిపారు. రాజేష్ మృతి ఘటనపై పూర్తిగా విచారిస్తామని, అవసరమైతే మేజిస్ట్రియల్ ఎంక్వయిరీ కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు పోలీసులు రాజేష్ కు ఎందుకు సమయానికి సరైన వైద్యం అందించలేదని ప్రశ్నించారు.ప్రస్తుతం పట్టణంలో పరిస్థితి అదుపులో ఉన్నప్పటికీ, గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. రాజేష్ మృతిపై పోలీసులు పూర్తి నివేదిక ఇవ్వాలని బంధువులు డిమాండ్ చేస్తున్నారు.



## హనుమాన్ మహా పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**చందంపేట 18 నవంబర్ జనంసాక్షి :**

చందంపేట మండలం కాట్రోని తండాలో భక్తిశ్రద్ధల నడుమ నిర్వహిస్తున్న హనుమాన్ మహా పూజ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ గారు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక భక్తులతో మాట్లాడుతూ హనుమాన్ భక్తి ప్రజలకు ధైర్యం, శక్తి, నమ్మకం నింపే ఆధ్యాత్మిక శక్తి అని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, తండాలోని మౌలిక వసతుల మెరుగుదలకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, స్వామి వారి ఆశీస్సులతో అన్ని కార్యక్రమాలు సజావుగా కొనసాగేలా కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ కమిటీ సభ్యులు, హనుమాన్ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో సిపిఐ చరిత్ర వందేళ్ళ విప్లవ యాత్ర

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు**



**హుజూర్ నగర్, నవంబర్ 18 (జనంసాక్షి):**

దేశంలో ఎన్నో మార్పులకు కారణమైన వందేళ్ళ విప్లవ చరిత్ర సిపిఐ పార్టీది అని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ సిపిఐ పట్టణ సమితి సమావేశంలో జక్కుల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యల్లావుల రాములు మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలలో భాగంగా రాష్ట్రంలో మూడు ప్రచార జాతాలు జరుగుతున్నాయన్నారు. ఈనెల 15న గద్వాలలో ప్రారంభమైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాల నరసింహ ఆధ్వర్యంలోని ప్రచార జాతా నవంబర్ 20న తిప్పర్తి నుండి హుజూర్ నగర్ కు చేరుకుంటుందన్నారు. డిసెంబర్ 26న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపులో భాగంగా ఖమ్మం పట్టణంలో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. సమానత్వం, లౌకికతత్వం, ప్రజాస్వామ్యం కాపాడుకుంటూ అట్టడుగు వర్గాల ప్రజల హక్కుల కోసం సిపిఐ నిరంతరం చేసిన పోరాటాల చరిత్రను ప్రజల ఎదుట ఉంచేందుకే బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ గౌడ్, మామిడి వెంకయ్య, జక్కుల రమేష్, జడ వెంకన్న,సుందరి పద్మ, యల్లావుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న హనుమాన్ దీక్ష భక్తులచే శోభాయాత్ర

సూర్యాపేట (జనంసాక్షి):

ఈ నెల 21న సాయంత్రం జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ ఆఫీస్ రోడ్డులో గల శ్రీభక్తాంజనేయ స్వామి దేవాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు హనుమాన్ దీక్ష భక్తులచే పెద్ద ఎత్తున శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు హనుమాన్ దీక్ష స్వాముల శోభయాత్ర నిర్వాహకులు కలకోటి శ్రీనివాస్ తెలిపారు.మంగళవారం ఆ దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా భక్తాంజనేయ స్వామి దేవాలయం నుండి హనుమాన్ దీక్ష భక్తులచే పెద్ద ఎత్తున శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 41 రోజుల పాటు పూజల అనంతరం సూర్యాపేట నుండి మద్దిమడుగుకు పాదయాత్ర కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మద్దిమడుగు పీఠాధిపతి కేతావత్ జయరాం, ఉమ్మడి నల్గొండ జిల్లా హనుమాన్ చాలీసా ప్రచారకులు కె.రామచందర్ హాజరు కానున్నట్లు తెలిపారు.శోభాయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిరిసన శ్రీనివాస్, గిరి, అయోధ్య, అనిల్ కుమార్, రవి కుమార్ ,శివ, హరి, నాగవెల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పెంచిన తరువాతే స్థానిక ఎన్నికలు జరపాలి

**మాజీ ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్ డిమాండ్**



**తుంగతుర్తి నవంబర్ 18 (జనంసాక్షి)**
బీసీ రిజర్వేషన్లు పెంచి చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని మాజీ ఎంపీపీ గుండ గాని కవితా రాములు గౌడ్ డిమాండ్ చేశారు మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామని కాంగ్రెస్ పార్టీ పదే పదే చెప్పి ప్రజలను మోసం చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇచ్చేది ఏమిటి అని ప్రశ్నించారు బీహార్ ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తెలంగాణలో ఇస్తున్నామని చెప్పి డ్రామాలాడిన అక్కడి ప్రజలు ఆ కాంగ్రెస్ పార్టీని నమ్మలేదని ఎద్దేవా చేశారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచాక వాపును చూసి బలం అనుకుంటుందని అన్నారు, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓటర్ల ను అనేక ప్రలోభాలకు గురి చేశారనీ ఎన్నికల్లో డబ్బు విచ్చలవిడిగా ఖర్చుపెట్టి గెలవడం జరిగిందని అన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధ రిజర్వేషన్ల తర్వాతే ఎన్నికలు జరపాలని లేనిచో బీసీలంతా ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని తెలిపారు.

## ఎస్సీ కాలనీలో మంచినీటి సరఫరా ఆగిపోయి వారాలు గడుస్తున్న పట్టించుకోని గ్రామ కార్యదర్శి

**చందంపేట జనంసాక్షి నవంబర్ 18**
చందంపేట మండలం పోలేపల్లి ఎస్సీ కాలనీకి రావలసిన బోరు నీరు సాగర్ వాటర్ పైపులు పగిలిపోయి మంచినీళ్లు రావడం లేదని ప్రతి రోజు గ్రామ కార్యదర్శి సైదులు , ఎంపీడీవో లక్ష్మి గారికి ఎన్ని సార్లు చెప్పిన మంచి నీటి సరఫరా సమస్యను పట్టించుకోవడం లేదని ఆ గ్రామ ప్రజలు మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు ఉన్నది ప్రజల సమస్యలు తెలుసుకొని తీర్చడం కొరక లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న చూసి చూడనట్టు పట్టించుకోకుండా ఉన్న గ్రామ కార్యదర్శి పై ఎంపీడీవో గారిపై తక్షణమే పై ఉన్నత అధికారులు స్పందించి వారిని విధుల నుండి తొలగించాలని పోలేపల్లి ఎస్సీ కాలనీ ప్రజలు డిమాండ్ చేశారు.మంచి నీటి పైపులు పగిలి 20 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు వాటిని రిపేర్ చేయడం అధికారులు విఫలమయ్యారని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.కాలనీ ప్రజలు వాళ్ల సొంత డబ్బులతో వాటికి సంబంధించిన సామాన్లు తీసుకొచ్చి కాలని ప్రజలే స్వయంగా పట్టించుకోని పని పూర్తి చేసుకోవడం జరిగిందనీ. వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ల అంజయ్య అందుగుల సైదులు నాగిళ్ల వెంకటయ్య ముత్యాలు శేఖర్ మధు మహేష్ నవీన్ పెద్దులు శీను రామస్వామి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల గొంతుకగా నిలిచిన ప్రజానాట్యమండలి :వేల్పుల వెంకన్న

### ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి



**తుంగతుర్తి నవంబర్ 18 (జనంసాక్షి)**
ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజానాట్యమండలి తన పాటల ద్వారా ముందుకు వెళుతుందని ప్రజానాట్యమండలి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనం లో ప్రజానాట్యమండలి డివిజన్ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలల కోసం కాదు కళా అనేది ప్రజల కోసం కాళ్లకు గజ్జలు కట్టుకొని పాటల రూపంలో ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు వెళుతుందని అన్నారు, ప్రజానాట్యమండలి 1943లో స్థాపించబడి నేటికీ 80 సంవత్సరాలు అవుతున్నది అవిశ్రాంత ప్రస్థానం ప్రజానాట్య మండలి అత్యధిక సాంస్కృతిక బృందాలు ప్రజా కళా సైన్యం తో ఇది నడుస్తుంది ప్రజానాట్యమండలి పాలకుల యొక్క మోసపూరిత వాగ్దానాలను పెట్టుబడిదారి వ్యవస్థ దోపిడిని ఎప్పటికప్పుడు కళా రూపంలో ఎండ గడుతూ ఈ దేశంలో ఉన్న సామాన్య మధ్యతరగతి ప్రజలను మేల్కొల్పుటకు దోహదపడుతుందని అన్నారు రాష్ట్రంలో జరిగిన సా సారా వ్యతిరేక ఉద్యమంలో కళాకారుల ఆటపాట వీధి నాటకాలతో ప్రచారం చేసి ప్రజలను చైతన్యం చేసింది సమభవన సంఘాలను ఏర్పాటు చేసి పాలన యంత్రాంగం ఆధ్వర్యంలో మూడో నమ్మకాలు సామాజిక అంశాలు ఎస్టీ ఎస్టీ సప్లై కళాజాతతో ప్రజలను విస్తృతంగా ఆకట్టుకున్నదని అన్నారు ముఖ్యంగా 1992 నల్గొండ జిల్లాలో జరిగిన సంపూర్ణ అక్షరాస ఉద్యమంలో ఐదు వేల మంది కళాకారులను తయారు చేసి గ్రామ గ్రామాన అక్షరాస్యత ఆవశ్యకతను ప్రచారం చేసి రాష్ట్ర ప్రభుత్వం మెప్పు పొందిందని అన్నారు , ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి రాంబాబు మాట్లాడుతూ ప్రజానాట్యమండలి అంచలంచలుగా ఎదుగుతూ మన రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల క్షేమం కోసం సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను కిందిస్థాయి వరకు చేరే విధంగా కలల ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చిందని అన్నారు ఈ మధ్యకాలంలో యువత చెడు మార్గంలో పోతున్న మహమ్మారి డ్రగ్స్ పై కళారూపంతో యువతను చైతన్యం చేయుటకు నడుం బిగించిందని తన ఆటపాట పల్లె శుద్ధులతో వీధి నాటకాల నిర్వహించాలని నిర్ణయించింది. ప్రజానాట్యమండలి అలుపెరగకుండా ప్రభుత్వపరంగా ప్రైవేట్ పరంగా మంచి మార్గాల కోసం నిరంతరం చేస్తుందని అన్నారు ప్రభుత్వాలు ప్రజానాట్యమండలి కళాకారులకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని అర్హత కలిగిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు , ఈ కార్యక్రమానికి మాజీ ప్రజానాట్యమండలి కళాకారుడు జోగునూరి సుందర్రావు కరుణ మాజీ జెడ్పిటిసి తాడి విజయమ్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీనివాసు పిఎన్ఎమ్ తుంగతుర్తి బాధ్యులు రాష్ట్ర కమిటీ సభ్యుడు బూర్గుల ప్రభాకర్ ఈదుల వీర పాపయ్య పోలేపాక శ్రీనివాసు జై భీమ్ కళాకారుడు పల్లెర్ల మల్లేష్ సైదులు మచ్చ నరసయ్య శైలజ అరుణ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిపాలెం హై స్కూల్ లో బేటి బచావో బేటిపడావోకార్యక్రమం



**వేములపల్లి నవంబర్ 18(జనంసాక్షి):**
ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని వేములపల్లి మండలం శెట్టిపాలెం హై స్కూల్ లో సిడిపిఓ చంద్రకళ ఆదేశానుసారం మంగళవారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని మాట్లాడుతూ కిశోర బాలబాలికలకు బాల్య వివాహాల వలన కలిగే నష్టాలు బాల్య వివాహం చేస్తేఅబ్బాయి తల్లిదండ్రులకు, అమ్మాయితల్లిదండ్రులకు శిక్షలుజరిమానాలు గురించి తెలియజేయడం జరిగింది. పిల్లలకు అక్రమ దత్తత ,శిశువిక్రయాలు, భ్రూణహత్యలవల్ల కలిగే శిక్షలు వాటి గురించి పిల్లలకు అవసరమయ్యే హెల్ప్ లైన్లు 1098 ,100 పిల్లలకు తెలియజేసి గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పర్సనల్ హైజిన్ , పోషకాహారం తెలియజేయడం జరిగింది. నష్ట ముక్త భారత్ అభియాన్ మాస్ ప్లెడ్జ్ చేయించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం సత్యనారాయణ, ఉపాధ్యాయులు తిరుపతి, హేమ, రాజశేఖర్, సతీష్ రెడ్డి ,రేణుక అంగన్వాడీ టీచర్ సుభద్ర, బాల బాలికలు పాల్గొన్నారు.

## అక్రమ నల్ల బెల్లం స్వాధీనం



**దేవరకొండ,నవంబర్ 18 (జనం సాక్షి)**
భారీగా నల్ల బెల్లం (2400 కిలోలు) స్వాధీనం చేసి, వాహనం సీజ్ చేసినట్లు దేవరకొండ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాస్ తెలిపారు. ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపిన వివరముల ప్రకారం డిండి మండలం చెరుకుపల్లి ఎక్స్ రోడ్డు సమీపంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ నల్గొండ అసిస్టెంట్ కమిషనర్ సూచనల మేరకు మంగళవారం దేవరకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ హెచ్ ఓ ఎస్.శ్రీనివాస్ తమ బృందంతో కలిసి రూట్ వాచ్ నిర్వహించారు. ఈ క్రమంలో అక్రమంగాతరలిస్తున్న 2400 కిలోల నల్ల బెల్లంను టీ ఎస్ 07 యూ ఎం 2594 నెంబర్ కలిగిన అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్ వాహనం స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కేసుల్లో ఏ వన్ ముద్దాయిగా లతీఫ్ తండ్రి షేక్ హుస్సేన్, ఎ టు ముద్దాయి రాత్లావత్ రమేష్, ఏ త్రి ముద్దాయిగా కేతావత్ రవి వీరిద్దరూ పరారీలో ఉన్నట్లు తెలిపారు.వీరిపై కేసు నమోదు చేసి ఒకరిని అరెస్టు చేశామని మరో ఇద్దరు పారారిలో ఉన్నట్లు తెలిపారు.అక్రమంగా నల్ల బెల్లం పట్టిక, గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా వ్యాపారం చేస్తే పోలీసు వారికి తెలియపరచాలని ఆయన ప్రజలను కోరారు.

## రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

**భువనగిరి , నవంబర్ 18 (జనంసాక్షి)**
భువనగిరి పట్టణ కేంద్రంలో కొలువై ఉన్న భక్తుల కొంగు బంగారం శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు . ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ భువనగిరి పట్టణ కేంద్రంలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానాన్ని ఇంకా ఎక్కువ స్థాయిలో భక్తులకు అన్ని సౌకర్యాలు ఉండేలా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ , ఆలయ కమిటీ సభ్యులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ పొందిన తొలి సహకార సంఘం మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

**మునుగోడు నవంబర్18(జనంసాక్షి):**
ఐ ఎస్ ఓ ప్రమాణాల ప్రకారం అవసరమైన అన్ని పారామీటర్లను పరిశీలించేందుకు హెచ్ వై ఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ బృందం మునుగోడు పిఏ సిఎస్ ను సందర్శించింది.సమగ్ర పరిశీలన అనంతరం, పిఏసిఎస్ నిర్వహణలోని వ్యవస్థాత్మకతను మరియు కొనసాగుతున్న అభివృద్ధిని బృందం ప్రశంసించింది. ముఖ్యంగా ఈ అంశాలను ప్రత్యేకంగా మెచ్చుకుంది.సక్రమంగా నిర్మించిన ఆధునిక పిఏసిఎస్ భవనం.యూరియా సహా అన్ని వ్యవసాయ అవసరాల సమర్థవంతమైన సరఫరా,రుణాల మంజూరు, వసూళ్లలో పారదర్శకత,వరి సేకరణ మరియు కొనుగోలు ప్రక్రియల్లో సమర్థత,పిఏసిఎస్ ఆదాయాన్ని పెంచడంలో తీసుకున్న చర్యలు,నిబద్ధతతో సిబ్బంది,అలాగే,రైతుల ప్రయోజనాల కోసం ప్రత్యేక వ్యవసాయ యంత్రాలను కొనుగోలు చేసి వినియోగిస్తున్న ఏకైక సంఘంగా మునుగోడు పిఏసిఎస్ నిలిచిందని బృందం పేర్కొంది.అన్ని అంతర్గత ప్రక్రియలు ఐఎస్ఓ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నందున సర్టిఫికేషన్ మంజూరు చేయాలని సిఫారసు చేసింది.ఈ గుర్తింపుతో,నల్లగొండ జిల్లాలో ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ పొందిన తొలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంగా మునుగోడు పిఏసిఎస్ నిలిచింది. సహకార రంగంలో ఆదర్శవంతమైన సేవలు మరియు సమర్థవంతమైన నిర్వహణతో ఈ విజయం సాధించినందుకు పిఏసిఎస్ చైర్మన్,డైరెక్టర్లను ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభినందించారు.

## ఏఐ అధిరిత మొబైల్ ఎక్స్రే స్క్రీనింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి :చందంపేట ఎస్సై లోకేష్

**చందంపేట నవంబర్ 18 జనంసాక్షి**
జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ సమన్వయంతో ఎస్పీ గారి సూచన మేరకు జిల్లా క్షయ నివారణ కేంద్రం ఆధ్వర్యంలో పోలీసుల సిబ్బంది కోసం ఏఐ అధిరిత మొబైల్ ఛాతి ఎక్స్రే స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. మంగళవారం చందంపేట నేరెడుగొమ్ము ,డిండి, మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ సిబ్బందికి క్షయ పరీక్షలు ఛాతి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంకు చందంపేట ఎస్సై లోకేష్ ప్రారంభించి మాట్లాడుతూ పని ఒత్తిడితో సిబ్బంది ఆరోగ్యానికి నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ బీపీ దయాబెటిక్ కలిగిన ప్రతి ఒక్కరు క్షయ నిర్ధారిత పరీక్షలు మరియు ఆధునికంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ ద్వారా ఛాతి పరీక్షలు చేయించుకొని క్షయ రహిత జిల్లా కోసం కృషి చేయాలని అదేవిధంగా ప్రతి ఒక్కరు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. శిబిరం నిర్వహిస్తున్న జిల్లా అక్షయ నివారణ కేంద్ర%శీ% సిబ్బందిని స్థానిక ఎస్సై లోకేష్ అభినందించారు ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ రాజేష్, టీవీ సూపర్వైజర్ సైదులు, అక్కెనపల్లి వసంత ,లెనిన్ ,మోతుకూరు శ్రీనివాస్. డిండి ఎస్సై, నేరేడు గుమ్మ ఎస్సై ,మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# నిరుపేదల జీవితాల్లో వెలుగులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం..!

### నేనావత్ బాలు నాయక్, దేవరకొండ ఎమ్మెల్యే





**దేవరకొండ (జనంసాక్షి):** సీఎం సహాయనిధి పథకం ద్వారా ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలబడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,అర్హత కలిగిన ప్రతివ్యక్తికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ సిద్ధాంతం అని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా, వేగవంతంగా చేరవేయడంలో భాగంగా నేడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో సీఎం రిలీఫ్ ఫండ్, షాది ముబారక్ మరియు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం వారు నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 250 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 1 కోటి 18 లక్షల రూపాయల చెక్కులు, అలాగే షాది ముబారక్, కళ్యాణలక్ష్మి పథకాల కింద రూ. 75 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిర్బంధంగా చేరాలనే దృష్టితో ప్రజల కోసం ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, విద్యా-ఆరోగ్య పథకాల అమలు ు ప్రతీ రంగంలో ప్రభుత్వం స్పష్టమైన దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికార యంత్రాంగం మరింత చురుకుతనంతో వ్యవహరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల తహసీల్దార్లు,హనుమంతు శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, జయశ్రీ, హర్షద్ మహమూద్, ప్రశాంత్, మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పబ్లిక్ రోడ్డు అక్రమన దారులపై చర్యలు తీసుకోవాలి..

### 2,3,10,11 మున్సిపల్ వార్డు ప్రజల డిమాండ్

**నేరేడుచర్ల నవంబర్ 18 (జనంసాక్షి) :**
నేరేడుచర్ల పురపాలక పరిధిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ముందు ఉన్న 50 ఫీట్ల రోడ్డుని హై స్కూల్ శివాజీ నగర్ రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మించాలని కోరుతూ ఆ ప్రాంత ప్రజలు కంకర తోలుతు పనులు చేస్తున్న టిప్పర్ బండ్లను మంగళవారం అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉదిత్తత వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు ఇంజమూరి శ్రీను, రాపోలు నవీన్, భీమా నాయక్, కొనతం నాగిరెడ్డి, వాస పల్లయ్య, గోపగాని మారయ్య గౌడ్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి విద్యానగర్ హై స్కూల్ నుండి శ్రీ సరస్వతి విద్యా మందిర్ ముందు సాంప్రదాయంగా నడుస్తున్న 50 ఫీట్ల బర్రోని డొంక ఉన్నదని కానీ అక్కడే మున్సిపల్ రోడ్డుకి వెళ్లే దారి ఉండటంతో ఆ ప్రాంతం వాడుకలో లేకపోవడంతో యారవ శ్రీను, రెడపంగ ఉదయ్, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వారికి సహకరించిన మున్సిపల్ సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆక్రమించిన పబ్లిక్ రోడ్డుని తిరిగి పునరుద్ధరించి సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ ప్రాంతంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎస్టీ హాస్టల్,బీసీ హాస్టల్ తో పాటు రెండు మూడు పది, పదకొండు వార్డుల ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఈ రోడ్డు భవిష్యత్ తరాలకు భవిష్యత్ అవసరాలకు పురపాలక అభివృద్ధికి ప్రయోజనార్థకంగా ఉంటుందని అటువంటి రోడ్డు ఆక్రమిస్తే చూస్తూ ఊరుకుంటారా అని వారు మండిపడ్డారు. విషయం తెలుసుకున్న తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ చేరుకొని 50 ఫీట్లు తీయటం ఇబ్బందికరంగా ఉంటుంది కానీ 33 ఫీట్ల అయితే తీస్తాను అని హామీ ఇస్తూ వెంటనే ట్రాక్టర్ డోజర్ తో అక్కడున్న మట్టిని లెవెల్ చేసి కొంత సమస్యని పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యారవ శ్రీను రడపంగ ఉదయ్ పేరున ఉన్న ఆ భూమి కోర్టులో ఉన్నందున 50 ఫీట్లు తీయడం సాధ్యపడటం లేదని తప్పనిసరి పరిస్థితుల్లో 33 ఫీట్లకు అయితే రోడ్డు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నూకల సందీప్ రెడ్డి, పాల్వాయి పృథ్వి, ఇంజమూరి రాములు, సంకల మద్ధి సత్యనారాయణ రెడ్డి, ఇంజమూరి శ్రీను, హుస్సేన్ వేమిరెడ్డి శంకర్ రెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి,వాసు,అనిల్, శ్రీనివాస్ గౌడ్, చామకూరి చిన్న వీరయ్య,గెల్లి శ్రీనివాస్ జ్యోతి గ్రాఫిక్స్ జోష్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ వేములపల్లి మండల నూతన కమిటీఎన్నిక

**వేములపల్లి నవంబర్ 18 (జనంసాక్షి):**
టీఎస్ యుటిఎఫ్ వేములపల్లి మండలంమహాసభ నుమంగళవారం స్థానికంగా నిర్వహించడంజరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు టీఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జినాగమణి, జిల్లా కార్యదర్శి మోర్తాల శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ప్రధానో పాధ్యాయులు బూరుగు రమేష్ , లు హాజరయ్యారు. మండలంలోని విద్యారంగ సమస్యలను చర్చించారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ నూతన మండల కమిటీనిఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికలఅధికారిగా దాసరి ప్రభాకర్ తెలిపారు.అధ్యక్షులు: బైరం బాలరాజు, ఎంపీపీ ఎస్ తిమ్మారెడ్డిగూడెం ,ప్రధానకార్యదర్శి: మోటె రమా దేవి ఎంపిపిఎస్ .శెట్టిపాలెం ,ఉపా ధ్యక్షులు: చిట్యాలజానయ్య జెడ్ పి హెచ్ ఎస్. సల్కునూరు ,ఉపాధ్యక్షులు(మహిళ) గాదరి యాదమ్మ జెడ్పిహెచ్ఎస్ వేములపల్లి, కోశాధి కారి:మాడుగుల సుమన్ జెడ్పిహెచ్ఎస్ శెట్టిపాలెం ,కార్యదర్శులు: 1. పి. శ్రీనివాస్ ఎంపీపీ ఎస్ రావు లపెంట,2.సిహెచ్ సైదులు ఎంపీపీ ఎస్ ఆమనగల్లు 3. డా.డీ రవీందర్





టీజిఎంఎస్

వేములపల్లి, 4.కే హరిత ఎంపీపీ ఎస్ కామేపల్లి, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ సిపిఎస్ ని వెంటనే రద్దు చేసి సర్వీస్ లో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహా యింపుఇవ్వాలన్నారు.పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే మంజూరుచేసి, పిఆర్సి కమిటీ రిపోర్టును వెంటనే తెప్పించి అమలు చేసి,మోడల్ స్కూల్ ఉపాధ్యాయు లకు 010 పద్దు అమలు చేయాలన్నారు.కేజీబీవీ సిఆర్టి లకు టైం స్కేల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈసమా వేశానికి మండలంలోని మహిళ ఉపాధ్యాయులు , ఉపాధ్యాయులు మండలంలో పనిచేసిన ఉపాధ్యాయులు పాల్గొని నూతనంగా ఎంపికైన టీఎస్ యుటిఎఫ్ కమిటీకి అభినందనలు తెలియజేశారు.

## వయోవృద్ధుల హక్కులకు భంగం చేయొద్దు

**కోదాడ,( జనంసాక్షి):**
కోదాడ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగాపురంలో వయోవృద్ధుల చట్టం , సైబర్ నేరాలపై ఐసిడిఎస్ సూపర్వైజర్ పూజ అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి



ఉండాలని అన్నారు. వయోవృద్ధుల హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పూజ అంగన్వాడీ టీచర్ డి నాగమణి గ్రామ పెద్దలు చిన్నారులు యూత్ సభ్యులు వార్డు ఇన్చార్జి రవీంద్ర పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ

**బూర్గంపహాడ్ నవంబర్18 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్మండలం మొరంపల్లి బంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు అధ్యక్షతన మాదక ద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని.. జీవనశైలిని చక్కగా ఏర్పరచుకోవాలన్నారు. విద్యార్థులు ఎవరి ప్రలోభాలకు లోనుకాకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. పాఠశాల స్థాయి నుండి మాదక ద్రవ్యాల వ్యతిరేక ఉద్యమాన్ని బలంగా కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. మాదక ద్రవ్యాలు వాడడం వల్ల ఏర్పడే దుష్ఫలితాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏడిఏ



**కారేపల్లి, నవంబర్18(జనంసాక్షి) :**

కారేపల్లి మండలంలోని ఎరువుల దుకాణాలను వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ మంగళవారం తనిఖీ నిర్వహించారు. దుకాణాలలోనే ఎరువులు, పురుగుమందుల స్టాకు తో పాటు, విక్రయించిన ఎరువులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన క్రిమిసంహారక మందులు, ఎరువులను అందజేయాలని ఆమె సూచించారు. ప్రస్తుతం యూరియా రైతులకు అందుబాటులో ఉంచేందుకు లైసెన్స్ కలిగి ఉన్న ఎరువుల దుకాణదారులకు కూడా సరఫరా చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## ఆత్మహత్యకు కారకుడైన గ్రామీణ వైద్యుడి అరెస్టు

**కారేపల్లి, నవంబర్18(జనంసాక్షి):**

యువతి ఆత్మహత్యకు కారకుడైన గ్రామీణ వైద్యుడిని కారేపల్లి పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. రేలకాయలపల్లిలో ఇటీవల జర్పుల సందీప్తి పురుగుమందు త్రాగి ఆత్మహత్య చేసుకుంది. సందీప్తిఆత్మహత్యకు గ్రామీణ వైద్యుడు నామా నరేష్ కారణమని, ప్రేమ పేరుతో మోసం చేయటంతోని సందీప్తి పురుగుమందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడిందని యువతి తల్లిదండ్రుల పిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు నామా నరేష్ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా అతనికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై బైరు గోపి తెలిపారు.

## భూపాల్ రెడ్డికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నివాళి



**చౌటుప్పల్, నవంబర్ 18 (జనంసాక్షి)**

చౌటుప్పల్ గ్రామ మాజీ సర్పంచ్, సీపీఎం సీనియర్ నాయకుడు చింతల భూపాల్ రెడ్డి మృతి పట్ల మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. భూపాల్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు మహిళలు లైంగిక వేధింపుల కు గురికాకుండా చూద్దాం

### షీటీం & ఏ హెచ్‌టియు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్



**ఖమ్మం, (జనంసాక్షి) :**

ఆడపిల్లలను మహిళలను ఎటువంటి లైంగిక వేధింపులకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని షీ టీం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. స్కోప్ ఆర్డి చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక కొణిజర్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. బాలబాలికలు అంతర్జాల వేది కగా నిరంతరం లైంగిక వేధింపులకు, వేదనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలిసి తెలియక సామాజిక మాధ్యమాలను విరివిగా వినియోగిం చడం వల్ల దానిని తల్లిదండ్రులు, సంరక్షకులు గమనించకపోవడం వలన ఎక్కువ నష్టం వాటిల్లుతుందని అన్నారు. పిల్లలు అంతర్జాలంలో ఏం చేస్తున్నారని గమనించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మహిళలు పని ప్రదేశాలలో, బస్టాండ్, రైల్వే స్టేషన్లలో, ఇతర రద్దీప్రాంతాలలో ఎటువంటి వేధింపులకు గురి అయిన వెంటనే షీ టీంకు గాని, డయల్ 100 కు ఫోన్ చేసి తెలిపినచో ఆకతాయిలా మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారిని రూబీ మాట్లాడుతూ బాలిక విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వారిని కెరీర్ వైపు అడుగులు వేసేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బాలికలు ఆరోగ్యంగా ఆహ్లాదం గా ఆడుతూ పాడుతూ చదువుకునేలా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలను రూపొందించినట్లు తెలిపారు. బాల్య వివాహాల పట్ల అవగాహన కల్పిస్తూ వారికి ఉన్నత విద్యా అవకాశాల పట్ల ఆసక్తి పెంపొందించేలా చూస్తున్నట్లు తెలిపారు. స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ సుజాత మాట్లాడుతూ బాలలు ఆన్లైన్ వేధింపులకు గురికాకుండా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని అలా వేధింపులకు గురైన బాలలు ఎక్కడ కేసును రిపోర్ట్ చేయాలో తెలియజేస్తూ బాలలకు సంబంధిత శాఖలకు మధ్య అనుసంధానకర్తగా నిలుస్తున్నామని తెలిపారు. ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అంతర్జాలాన్ని సురక్షితంగా వినియోగిస్తూ విజ్ఞానాన్ని పెంపొందించుకొనడానికి ఒక అవకాశం గా భావించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు సైబర్ మోసాల పట్ల 1930 నెంబర్ కి ఫోన్ చేసి తెలిపి సహాయం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే సుజాత పారాలిగల్ వాలంటీర్, మాధవి లత హెడ్ కానిస్టేబుల్, రుక్మిణి షీ టీం కానిస్టేబుల్ కిరణ్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శాంతకుమారి, కేజీబీవీ ప్రత్యేక అధికారిని సౌజన్య మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎస్సీ హాస్టల్లో మాదకద్రవ్యాల
## నిరోధంపై అవగాహన





**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం నగరంలోని ఎస్సీ ప్రభుత్వ హాస్టల్ (బి) నందు ఈరోజు "నషా ముక్త భారత్ అభియాన్" మరియు "మిషన్ పరివర్తన" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనార్థాలపై అవగాహన కార్యక్రమం వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాలు అలవాటు చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలు గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. తదనంతరం మాదకద్రవ్యాల నిరోధకంపై విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది విజయ్ కుమార్, తిరుపతిరావు, నరేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలతో మద్దతు ధర

**కారేపల్లి, నవంబర్18(జనంసాక్షి) :**

రైతులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర లభిస్తుందని తహసిల్దార్ అనంతుల రమేష్, ఏడీఓ తుమ్మలపల్లి కరణశ్రీ లు అన్నారు. మంగళవారం కారేపల్లిలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర రూ. 2389 తో సన్న రకాల వడ్లను కొనుగోలు చేస్తుందని, దానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందన్నారు. రైతులు మధ్య దళారులకు ధాన్యాన్ని విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించుకోవాలని కోరారు. ఐకేపీ ఆధ్వర్యంలో మాధారం, కారేపల్లి, మాణిక్యారం, సోసైటీ ఆధ్వర్యంలో విశ్వనాధపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, ఏవో బట్టు అశోక్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాష్, ఇమ్మడి తిరుపతిరావు, కిలారి అప్పారావు, మల్లెల నాగేశ్వరరావు, పొలగాని శ్రీనివాస్, దారావత్ వినోద్, హనీఫ్, ఏకేపీ సీసీ గౌషియా బేగం, ఏఈఓ ప్రమీల, ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు చీకుర్తి సుజాత, నాయిని కఅష్ణవేణి స్వరూప, భయ్యా జయ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో సీనియర్ జర్నలిస్ట్ ముక్తి సాంబశివరావు మృతి

❑నివాళులర్పించిన పలువురు జర్నలిస్ట్ నాయకులు వివిధ పార్టీల నేతలు

❑కామేపల్లిలో భారీగా కొనసాగిన అంతిమయాత్ర



**కామేపల్లి,నవంబర్ 18 (జనంసాక్షి):** సీనియర్ జర్నలిస్టు ముక్తి సాంబశివ రావు (40) గుండెపోటుతో మృతి చెందారు. కామేపల్లి తన నివాస గృహంలో మంగళవారం తెల్లవారుజామున ఛాతిలో తీవ్రమైన నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు కానీ అప్పటికే సాంబ శివరావు మృతిచెందారు. సాంబశివరావు పలు మీడియా సంస్థల్లో విలేకరుగా పనిచేశారు. కామేపల్లి మండల వ్యాప్తం గా మంచి గుర్తింపు పొందిన సాంబ హఠాన్మరణం అందర్నీ తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. సౌమ్యుడుగా ఉంటూ అందరితో కలిసిపోయే ఆయన ప్రజా సమస్యలపై స్పందించే వ్యక్తిగా నిలిచాడు. ఆయ అంతిమయాత్ర భారీ ఎత్తున కొనసాగింది. విషయం తెలుసుకున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. టి డబ్ల్యూ జేఎఫ్ జిల్లా బాధ్యులు కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సయ్యద్ ఖదీర్,దువ్వ సాగర్, షేక్ జానీ పాషా,రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామిరెడ్డి గోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావ్ సింగ్,మాజీ సర్పంచ్ అజ్మీరా రామదాస్,మాజీ ఎంపిటిసి సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, జర్నలిస్ట్ సంఘం నాయకులు కోటగిరి రాము, తెల్లబోయిన రాము,ఎస్కే ఇబ్రహీం, చిలుముల రమేష్. శ్రీనివాస్, కొర్ర గోపి నివాళులర్పించారు.



# కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో గుర్తింపు సంఘాలు విఫలం

## జిఎల్‌బి కేఎస్,ఐ ఎఫ్ టి యు ప్రధాన కార్యదర్శి జే.సీతారామయ్య



టేకులపల్లి,నవంబర్ 18 (జనంసాక్షి): సింగరేణి యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని,ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలు చేయించడంలో సమస్యలను పరిష్కరించ దంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఏఐటియుసి, ఐ ఎన్ టి యు సిలు విఫలంఅయ్యారని,సింగరేణి కొత్త బావులు లేవని ఉన్న గనులను అమ్మకానికి పెట్టారని ఇప్పుడు 42 వేల పర్మినెంట్,35 వేల కాంట్రాక్టు కార్మికుల జీవితాన్ని మంట గలుపుతూ లాభాలతో నడుస్తున్న సింగరేణి మనుగడ ప్రమాదం గా మారిందని సింగరేణి తల్లిని బ్రతికించు కోవాలని ఇదే గెలిచిన సంఘాలకు ప్రధాన బాధ్యతని, సింగరేణి పరిరక్షణ ఉద్యమంలో జి ఎల్ బి కే ఎస్, ఐఎఫ్టియు జనరల్ సెక్రెటరీ జే.సీతా రామయ్య డిమాండ్ చేశారు. మంగళవారం కోయగూడెం ఓసీలో కార్మికులను కలిసి ఆయన మాట్లాడారు. 2023 డిసెంబర్ ఎన్నికల సందర్భంగా ఏఐటియుసి, ఐఎన్ టియుసి ఇచ్చిన హామీలను గుర్తుచేశారు. గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలుగా రెండు ఏండ్లు గడుస్తున్నా హామీలను ఎందుకు అమలు చేయలేక పోయాని ప్రశ్నించారు.అనేక అంశాలపై చైర్మెన్,పా వద్ద జరిగిన ఒప్పందాల అమలుకు సర్కులర్ ఇవ్వలేదని 12.9.25న గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రకటించిన విషయం గమనిస్తే గుర్తింపు సంఘం యాజమాన్యాన్ని కట్టడి చేయలేక పోతుందని,తేట తెల్లం అవుతుందని అన్నారు. కొత్తబావులు,గనుల అమ్మకాలకు వ్యతిరేకంగా, ఆదాయపన్ను రద్దు,మెడికల్ బోర్డు, మారుపేర్ల సమస్య, సొంతింటి పథకం,కాంట్రాక్టు కార్మికులకు హెచ్పిసి వేతనాలు,ఆపరేటర్లకు ప్రమోషన్స్,14 డిమాండ్లపై చైర్మెన్,డైరెక్టర్ పా వద్ద ఒప్పందం జరిగిందని వాటి అమలుకు సర్కులర్ ఇవ్వలేదని ఏఐటియుసి అంటున్నది నిజమే అయితే సమస్యల పరిష్కారానికి అన్ని యూనియన్ లను కలుపుకొని యాజమాన్యంపై ఒత్తిడి చేసేందుకు పూనుకోవడం లేదని విమర్శించారు.

**20న గోదావరిఖనిలో ఐక్య సమావేశం**

బొగ్గుబావులను అమ్మకాలకు పెడితే సింగరేణికి బతుకు లేదని వేలంపాటలో10బావులు వస్తాయని మాట్లాడుతున్న చైర్మెన్ నైని బ్లాక్ (ఒడిస్సా)లో సింగరేణి ఉద్యోగులు ఎందరున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే లాభాల్లో నడుస్తున్న సింగరేణికి చెందిన కోయగూడెం 3, సత్తుపల్లి..3, తాడిచర్ల..2 లాంటి బ్లాకు లను ప్రైవేటు సంస్థలకు అప్పగించే చర్యలను ప్రతిఘటించ కుంటే సింగరేణికి మరణ శాసనం రాసినట్లేనని గుర్తించి సింగరేణి పరి రక్షణకు 20న గోదావరిఖనిలో జరిగే ఐక్యసమావేశం కు ఏఐటీయూసీ,ఐఎన్టీయూసీలు తమ బాధ్యతగా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.



# మౌలిక వసతులు కల్పించండి.. చింతకుంట గిరిజనులు..

- అంబులెన్స్ వెళ్లడానికి సరైన మార్గం లేదు..
- గర్భిణీలం నానా అవస్థలు పడుతున్నాం సారూ..

బూర్గంపహాడ్ నవంబర్ 18 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మోతే పంచాయితీ పరిధి చింతకుంట గ్రామానికి చెందిన గిరిజనులు మా గ్రామానికి మౌలిక వసతులు కల్పించాలని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. మా గ్రామానికి కనీసం రోడ్డు సౌకర్యం, కరెంటు, మంచినీళ్లు, చిన్నపిల్లలకు బడి లేవని, మేము గత 30 సంవత్సరాలుగా ఇక్కడే ఉంటున్నామని, కానీ మమ్మల్ని ఎవరు పట్టించుకోవడం లేదని, కనీసం ఏదైనా జబ్బు చేసిన, గర్భిణీ స్త్రీలు హాస్పిటల్ కి వెళ్ళాలన్న అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. గత ఎనిమిది సంవత్సరాల క్రితం ఒక బాలింత మార్గం మధ్యలోనే చనిపోయిందని ఇప్పటివరకు వైద్యం అందక సుమారు 8 మంది మార్గం మధ్యలోనే చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు ప్రభుత్వం నుండి రావలసిన హక్కులు ఆధార్ కార్డు, కులం సర్టిఫికెట్, ఓటర్ ఐడి, జాబ్ కార్డ్ కలిగి ఉన్నామన్నారు. మేము ఏ పాపం చేశామని అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని, మేము ఆదివాసి గిరిజనుల అయినందుకే మమ్ములను ఎవరూ పట్టించుకోవటం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు కలగజేసుకొని మమ్ములను కాపాడాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట ఆదివాసి గిరిజనులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు



మునుగోడు నవంబర్ 18(జనంసాక్షి) శాసనసభ్యులు మాజీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వలిగొండలో ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్తూ మార్గమధ్యలో భువనగిరి పట్టణ నల్లగొండ రోడ్డులో భువనగిరిపట్టణ కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలకడం జరిగింది ఈకార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని శాలువాతో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ భువనగిరి ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులను ఏనాటికి మరువలేనని మొదటగా పార్లమెంట్ సభ్యులుగా నన్ను ఆదరించి గౌరవించి ఎన్నో త్యాగాల చేసి పార్టీ కోసం నిలబడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులకు రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీలో ప్రభుత్వ పదవులలో సరైన సముచిత స్థానంలో ఉండాలని కోరుకుంటున్నానని రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో ఈరపాక నరసింహ పడిగెల ప్రదీప్ నక్కల ఆదినారాయణ యాదవ్ సేవాలాల్ రాష్ట్ర ప్రధాన పిట్టల బాలరాజ్ నాగారం శంకర్ ఏడు మేకల మహేష్ యాదవ్ ఎంఐ, వాజిద్ 29వ వార్డు కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు ఉపేందర్ చారి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గ్యాస్ చిన్న బింగి నరేష్ జువ్వగాని శ్రీధర్ గౌడ్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సందీప్ రాంనగర్ శ్రీను దాసరి మధు తదితరులు పాల్గొనడం జరిగింది.



# నీలాద్రి సన్నిధిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్

పెనుబల్లి, నవంబర్ 18(జనంసాక్షి) పెనుబల్లి మండలం భవన్న పాలెం అటవీ ప్రాంతంలో ఉన్ననీలాద్రి శివాలయాన్ని మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సందర్శించారు, కార్తీక మాసం సందర్భంగా పరమ శివుడు, పార్వతి దేవి కళ్యాణ మహోత్సవం లో భక్తులు తో కలిసిప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు, భక్తులకు ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమం లో పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో నీలాద్రి ఈ ఓ రజనికుమారి,సత్తుపల్లి, కల్లూరు, చైర్మన్ లు దోమ ఆనందబాబు, భాగం నీరజ , పొంగులేటి నరసింహ రెడ్డి, నీలాద్రి ఆలయ చైర్మన్ చీకటి చిన్న నరసింహ రావు,పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు,చీకటి రామారావు,సత్తుపల్లి యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, గూడూరు మాధవరెడ్డి, మిట్టపల్లి కిరణ్, గోగినేని రమేష్, దొంతు మాధవ, గోదా చెన్నారావు కార్యకర్తలు,భక్తులు, పాల్గొన్నారు.

# ఘనంగా పదో వార్షికోత్సవం



మేళ్లచెరువు (జనం సాక్షి) మేళ్లచెరువు మండలం లో వేంచేసి ఉన్నటువంటి శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారి పదవ ప్రతిష్ట వార్షికోత్సవం పూజా కార్యక్రమాలు కనుల పండుగ జరిగాయి సువర్చల సమేత ఆంజనేయ స్వామి వారికి శాంతి కళ్యాణం, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది... ఈ యొక్క కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన దాతలకు, మరియు విజయవంత చేసిన భక్తులకు దేవాలయ చైర్మన్ శెట్టి రాజకుమార్ ధన్యవాదాలు తెలిపారు ఈయొక్క పూజలు కార్యక్రమాలు ఆలయ పూజారి సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు నిర్వహించడం జరిగింది మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు..

# ముఫ్తి జావీద్ హుస్సేన్ మృతి తీవ్ర దిగ్భ్రాంతికరం

## ఈద్గా కమిటీ దేవరకొండ..



దేవరకొండ, నవంబర్ 18(జనంసాక్షి) జమియత్ ఉలేమా నేత, ముస్లిం మత పెద్ద,ప్రముఖులు ముఫ్తి జావీద్ హుస్సేన్ అకాల మరణం తీవ్ర దిగ్భాంతిని గురి చేసిందని, వారు సమాజానికి అందించిన సేవలు మరువలేనివని దేవరకొండ ఈద్గా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ అజీముద్దీన్, మహ్మద్ ఇలియాస్ పటేల్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలకు ముఫ్తి జావీద్ హుస్సేన్ ఎనలేని సేవలందించారని, అందరితో ఆప్యాయంగా ఉంటూ తెలంగాణ, కర్ణాటక, ఏపీ రాష్ట్ర లలో తనదైన శైలి లో సేవలందించారని, ఆయన లేని లోటు తీర్చలేదని కొనియాడారు. ఆయన మరణం ముస్లిం సమాజానికి శోక సంద్రానికి గురి చేసిందని తెలిపారు. దేవరకొండ ప్రాంతం ముఖ్యంగా ముస్లిం సమాజం ఓ పెద్దదిక్కును కోల్పోయిందని పేర్కొన్నారు. మా అందరికి దిక్సూచిగా ఉన్న వ్యక్తి మా మధ్య లేకపోవడాన్ని తాము జీర్ణించు కోలేకపోతున్నామని, వారు లేరన్న నిజాన్ని నమ్మలేక పోతున్నామని, భగవంతుడు వారికీ స్వర్గప్రాప్తిరస్తు కలుగజేయాలనీ కోరారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు కమిటీ పక్షాన ప్రగాఢ సానుభూతిని, తెలియజేస్తూ, సంతాపన్ని వ్యక్తం చేసింది. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో గౌరవ అధ్యక్షులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు మహ్మద్ సాలర్ ఖదీర్, మహ్మద్ షబ్బీర్, ఖాజా మైనొద్దీన్, మహ్మద్ సలీం, సయ్యద్ దస్తగిర్, జామిన్ అలీ, ఎస్ కె బురాన్, మహ్మద్ షకీల్, యండి ముజీబ్, జాఫర్ ఖాన్, యండి అఫ్రోజ్, సయ్యద్ అజీజ్, ఎస్ కె ఇల్యాస్ బాబా, ఎస్ కె అజ్మత్, హమీద్, యండి నజీర్, ఖైసర్, ఇస్మాయిల్, షఫీఉల్లా, మంజూర్, ఖాలేఖ్, జాకీర్, ఖాజా, బారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

పాండు నాయక్, సరిరామ్ , పెంకీసు పాపిరెడ్డి తదితరున్నారు.



**ఉత్తమ ఫోటో జర్నలిస్టుకు సన్మానం:**

ఒరిస్సా రాష్ట్రం లో జాతీయస్థాయిలో ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డు పొందిన పుట్టా నాగేశ్వరరావు ని ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి శాలువా కప్పి సన్మానించి ,అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ, ఉమ్మడి అనుముల మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకు లు, జర్నలిస్టులు పాల్గొని పుట్టా నాగేశ్వరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ద్విచక్ర వాహనాల్లో పెట్రోల్ మాయం చేసిన

# కేటుగాళ్ళు



**పెనుబల్లి, నవంబర్ 18(జనంసాక్షి)** వరి కోతల పనుల్లో నిమగ్నమైన రైతుల ద్విచక్ర వాహనాల నుంచి పెట్రోల్ ట్యాంకు పైపులను కోసి పెట్రోల్ దొంగతనం చేసిన సంఘటన పెనుబల్లిలో చోటుచేసుకుంది, బాధిత రైతుల వివరాల ప్రకారం పెనుబల్లి - గంగదేవి పాడు రహదారిలో మంగళవారం కొంతమంది రైతులు తమ వరి పొలాల కోతల సమయంలో ద్విచక్ర వాహనాలను రోడ్డు పక్కన ఉంచారు.ఇదే అదునుగా ద్విచక్ర వాహనం పై వచ్చిన ముగ్గురు గుర్తుతెలియని యువకులు, సుమారు నాలుగైదు వాహనాల పెట్రోల్ ట్యాంక్ పైపులను కట్ చేసి తమ వెంట తెచ్చుకున్న బాటిళ్లలో పెట్రోల్ నింపుకొని పరారైనారు. ద్విచక్రవాహనపై పెనుబల్లి మీదుగా వి ఎం బంజర్ వైపు వెళ్లారని కొందరు గ్రామ రైతులు తెలిపారు.ఇలాంటి సంఘటనలు ఎప్పుడు జరగలేదని, ఒకేసారి ఇన్ని బండ్లకు పెట్రోల్ ట్యాంకు పైపులను కట్ చేసి పెట్రోల్ దొంగతనం చేయడం విడ్డూరంగా ఉందని కొంత మంది రైతులు తెలిపారు.గ్రామాలలో కొంత మంది యువకులు మద్యానికి, గంజాయి కి అలవాటపడి ఇలాంటి చిల్లర దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు, అంతే కాకుండా కొంతమంది యువకులు రాత్రి, పగలు బండ్లపై ఇద్దరు, ముగ్గురు కూర్చుని మితిమీరిన అతివేగంతో నడుపుతున్నారని, వారిని చూసి గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారని ఆరోపిస్తున్నారు.

## సిపిఐ వందవ వార్షికోత్సవాలకు

# విస్తృతంగా ప్రచారం




**నేరేడుచర్ల (జనంసాక్షి ):** సిపిఐ పార్టీ వందవ వార్షికోత్సవాలకు, ఈనెల రానున్న ప్రచార జాతకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో వివిధ రూపాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తు న్నట్లు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. మంగళవారం వాల్ రేటింగ్ రాస్తున్న పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. కరపత్రాల ద్వారా వాల్ రేగుల ద్వారా కళారూపాల ద్వారా ప్రతి గ్రామంలోనూ సిపిఐ 100 వార్షికోత్సవ సభ యొక్క ఉద్దేశాన్ని లక్ష్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని, మారుమూల గ్రామాలకు, గిరిజన తండాల్లోడు పార్టీ సిద్ధాంతాలను ప్రచారం చేయాలని సిపి పార్టీ నాయకులు చేసిన త్యాగాలను ఈ తరం యువతకు పార్టీ ప్రజాసంఘాలలో వాళ్లు సభ్యులుగా చేర్చుకొని పార్టీ బలోపేతానికి ఈ అవ కాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. 2014 సంవత్సరంలో బిజెపి అధికారంలోకి వచ్చేందుకు తప్పుడు ప్రచారం చేసిందని ముఖ్యంగా కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఇస్తామని రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ధరలు తగ్గిస్తామని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని లీటర్ పెట్రోల్ డీజిల్ 50 రూపాయలకే అందిస్తామని ఇలాంటి ప్రజాకర్షణ నినాదాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి అవేవీ అమలు చేయకుండా దేశంలో ప్రజల మధ్య మతవిద్వేషాలు భావోద్వేగాల రెచ్చగొడుతూ వరుసగా అధికారం నిలబెట్టుకుంటుందని, ఆరు దశాబ్దాలుగా ప్రజల కార్మికుల త్యాగాలతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను ముఖ్యంగా ఎల్ఐసి బ్యాంకులు టెలికాం గనులు చివరికి రక్షణ రంగ పరిశ్రమలు సైతం ప్రైవేటీకరణ చేసేందుకు నడుం బిగించారని దేశ సంపదను అంబానీ ఆదాని కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని సంపన్నులు మరింత సంపన్నులుగా మారుతుంటే పేదలు మరింత పేదలుగా అవుతున్నారని, రైతులను కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే చట్టాలు తెచ్చారని వీటి రద్దు కొరకు సిపిఐ పోరాడుతున్న విషయాన్ని ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం సూర్యపేట జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ,మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను,బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ బండి శ్రీనివాస్, ఎస్కే హజరత్ ఉన్నారు.








## డ్రగ్స్ నిరోదానికి యువత సంకల్పం తీసుకోవాలి

**మధిర, నవంబర్ 18 (జనంసాక్షి):** నష ముక్త్ భారత్ అభియాన్ ను ఏర్పడి ఐదు సంవత్సరాలు అయినా సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మధిర నందు మహిళ శిశు సంక్షేమ శాఖ మధిర వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా కళాశాల ప్రిన్సిపాల్ సాంబయ్య మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి అటువంటి వ్యక్తులు తారసపడితే వారిని మంచి మార్గంలో నడిపించటానికి ప్రయత్నం చేయాలనీ కోరారు. కళాశాల అభివృద్ధి కమిటీ మెంబర్ మాధవరావు నాగేశ్వరరావు మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన సామాజికంగా ఆర్థికంగా ఆరోగ్య పరంగా నష్టం జరుగుతున్నదని తెలిపారు. ఐసీడీస్ సిడిపిఓ గుడపాటి కృష్ణ శ్రీ మాట్లాడుతూ యువత దేశానికి చాలా అవసరం అని కావున చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులు కొనసాగాలని కోరారు. షేర్ సేవా సంస్థ కౌన్సిలర్ హనుమంతరావు మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటు పడిన వారిని గుర్తించే లక్షణాలను తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు షేర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మధిర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం

**మధిర, నవంబర్ 18 (జనంసాక్షి):** మధిర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మాలధారులకు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ కౌన్సిలర్ మల్లాది వాసు సవిత దంపతులు టిడిపి పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్షపరులకు దాతల సహకారంతో 41 రోజులు పాటు అన్నదానాన్ని ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి దేవాలయం నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారి దీవెనలు మధిర ప్రజలపై ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## కోదాడ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గొర్రె రాజేష్..

**కోదాడ,( జనంసాక్షి):** కోదాడ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గొర్రె రాజేష్, ఉపాధ్యక్షుడిగా ఆనంద వెంకటరావు లను ఆ సంఘ నాయకులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష,ఉపాధ్యక్షులను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శాలువాతో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ పక్షాన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేసి సభ్యులందరి మన్ననలు పొంది మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పైడిమర్రి సత్తిబాబు, సంగిశెట్టి గోపాల్, మామిడి రామారావు, అలవాల వెంకట్, బొల్లం ఉపేందర్,కరివిరాల ఉపేంద్ర చలిగంటి వెంకట్, మాదాల ఉపేందర్, అభి నాయుడు, వేముల వీరబాబు, నాగుల్ మీరా, నరేష్ యాదవ్, మెట్టు శంకర్, దశరథ యాదవ్, ఆవుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డ్ చెత్త సమస్య పరిష్కారం చేయాలి

❑ దుర్వాసన, అనారోగ్య సమస్యలతో ఆ ప్రాంతం ప్రజలు తీవ్ర ఇబ్బందులు

❑ సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్



**ఖమ్మం, (జనంసాక్షి) :** ఖమ్మం నగరంలోని ఐదు లక్షల మంది నుంచి చెత్త సేకరించి పంపిస్తున్న దానావాయిగూడెం డంపింగ్ యార్డ్ కు శాశ్వత పరిష్కారం చూడాలని cpm పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం దానావాయి గూడెం డంపింగ్ యార్డ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ నగరం మధ్యలో డంపింగ్ యార్డ్ వుండటం వల్ల రాపర్తి నగర్, %ఎ% కాలనీ, రమణగుట్ట ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ఏరియా అంతా దుర్వాసన వస్తుంది అని, ప్రధానంగా చెత్త కాల పెట్టినప్పుడు ఆ పొగ ఫలితంగా అనారోగ్యం సమస్యలు వస్తున్నాయి అని ఆరోపించారు. జీర్ణకోశం మరియు తీవ్రంగా దగ్గు తో ఆ ప్రాంతం ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారని ఆరోపించారు. గత మంత్రి డంపింగ్ యార్డ్ ను ఇక్కడ నుండి మార్పు చేస్తామని చెప్పారు అని, ఇప్పుడు కొత్తగా వచ్చిన మంత్రి కూడా డంపింగ్ యార్డ్ స్థలం మార్పు చేస్తామని కేవలం హామీలు మాత్రమే ఇస్తున్నారు అని ఆరోపించారు. ఈ సమస్య కు శాశ్వత పరిష్కారం కోసం అధికారులు, మంత్రులు భాధ్యత తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. మరోవైపు చెత్త ను శుద్ధిచేసే బయోమైనింగ్ ప్రక్రియ ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో డంపింగ్ యార్డ్ చెత్త సమస్యకు పరిష్కారం చేయకపోతే బైపాస్ రోడ్ దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఏ జబ్బార్, షేక్ మీరా సాహెబ్, షేక్ నాగుల మీరా, భుక్యా శ్రీనువాసురావు, బోడపట్ల సుదర్శన్, జె వెంకన్న బాబు, గాలి వెంకట్రాది, షేక్ ఇమామ్, రవీంద్ర, సిహెచ్ భద్రం , నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్య వైశ్యులు అన్ని రంగాలలో ముందుండాలి

### జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వర్లు

**హుజూర్ నగర్, నవంబర్ 18 (జనంసాక్షి):**
ఆర్య వైశ్యులు అన్ని రంగాలలో ముందుండాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వర్లు అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని ఆర్యవైశ్య కార్తీక మాస వనబోజన కార్యక్రమం స్థానిక కల్వకొలను రామనాథం తోటలో జరిగింది. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించి పెద్దలకు, చిన్నారులకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొనగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి లక్ష్మీ నరసింహారావు, ట్రెజరర్ తొడుపునూరు శేఖర్, మాజీఅధ్యక్షుడు మాశెట్టి అనంత రాములు, ముఖ్యులు కుక్కడపు రామ్మోహన్ రావు , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు , జిల్లా అదనపు కార్యదర్శి అశోక్ కుమార్, బచ్చు రామారావు , అయ్యప్ప, పాపారావు, కొండలు, చిల్లంచర్ల ఆనంద్ , ఆ వో పా అధ్యక్షులు వంగవీటి సతీష్, పెనుగొండ శ్రీనివాస్, గుండా రమేష్ , నందయ్య , గెల్లి రవి, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, కొత్త శ్రీనివాస్, భాస్కర్, శేఖర్, దయాకర్, చిరంజీవి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూపాల్ రెడ్డి మృతి సీపీఎం పార్టీకి తీరని లోటు

**చౌటుప్పల్, నవంబర్ 18 (జనం సాక్షి)**
సీపీఎం మాజీ కార్యదర్శివర్గ సభ్యులు, చౌటుప్పల్ మాజీ సర్పంచ్ కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి మృతి సీపీఎం పార్టీకి తీరని లోటు అని సీపీఎం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మలు అన్నారు. భూపాల్ రెడ్డి మృతి పట్ల తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూపాల్ రెడ్డి యావత్ జీవితాన్ని ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారం కోసం అంకితం చేశారని కొనియాడారు. చౌటుప్పల్ ప్రాంతంలో రైతులు, వ్యవసాయ కూలీలు, అసంఘటిత కార్మికుల హక్కుల కోసం ఆయన అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని గుర్తుచేశారు.చౌటుప్పల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, గ్రామ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం విశిష్ట సేవలు అందించారని తెలిపారు. అభివృద్ధికి సాగునీరు కీలకమని భావించి, పిల్లాయిపల్లి కాలువ కోసం సుదీర్ఘ పోరాటాలు నడిపారని, చివరకు కాలువను సాధించి రైతులకు సాగునీరు అందించడంలో, తద్వారా వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించడంలో ఆయన కృషి వెలకట్టలేనిదని ప్రశంసించారు.

## ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి: ఎంపీడీవో జానయ్య

### ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీవో



**పెన్ పహాడ్ నవంబర్ 18 (జనంసాక్షి) :**
ఇందిరమ్మ లబ్దిదారులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో ఎ.జానయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి మాట్లాడారు. ఇండ్లను ఎంత త్వరగా పూర్తిచేస్తే అంత తొందరగా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలకాలం తాము నివాసము ఉండే ఇంటి నిర్మాణాన్ని నాణ్యతతో నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సోమయ్య ఫీల్డ్ అసిస్టెంట్ భేగం లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు...

## విద్యతోనే బాలల ఉన్నతి



**చౌటుప్పల్, నవంబర్ 18 (జనంసాక్షి):**
విద్యతోనే బాలల ఉన్నతి సాధ్యమవుతుందని ఎంఈఓ గురువా రావు అన్నారు.పట్టణ కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం బాలల హక్కుల వారోత్సవాలను నిర్వహించారు. బాలల హక్కులపై, బాల్య వివాహాలు, బాలకార్మికుల అక్రమ రవాణా, మరియు పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుతోనే ఏదైనా సాధ్యం అవుతుందని, విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని సూచించారు. పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలల హక్కులను కాపాడాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 100 పోలీస్ నంబర్లకు ఫోన్ చేయాలని విద్యార్థులకు సూచించారు.జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ప్రతినిధులు స్కోప్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వి. సోమనసయ్య మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా తమ సంస్థ చేపట్టిన 100 రోజుల క్యాంపెయినింగ్ వివరాలను వివరించారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలన కోసం పాటుపడాలని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, జిల్లా బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ అనంతలక్ష్మి, సీడబ్ల్యూసీ సభ్యులు శివరాజ్, ఐసీడీఎస్ సూపర్వైజర్ శోభారాణి, డీసీపీయూ మత్స్యగిరి, స్కోప్ సంస్థ ప్రతినిధి నరసింహారాజు, సురేష్తో,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ధ్యానంతో మానసిక ప్రశాంతత

### విద్యార్థులకు డ్రాయింగ్, పాటల పోటీలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్, పాటల పోటీలు, గ్రంథాలయ రీడర్స్ కు పాటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నిర్వాహకులుగా గందూరి జానకమ్మ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాస్, పీఈటీ యాదగిరి వ్యవహరించారు. అనంతరం శ్రీరామచంద్ర మిషన్ వారిచే హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన కేంద్రం వారిచే ధ్యానం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ధ్యానంతో ఆరోగ్యంగా ఉండటంతో పాటు మానసిక ప్రశాంతతకు, ఆలోచనలు మెరుగుపరచడానికి ధ్యానం ఉపయోగపడు తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, కార్యదర్శి బి.బాలమ్మ, అసిస్టెంట్ లైబ్రరియన్ వి.శ్యాంసుందర్ రెడ్డి, లైబ్రరీయన్స్ ఎంవి.రంగారావు, పి.సృజన, కె.విజయభాస్కర్,ధ్యాన కార్యక్రమ నిర్వాహకులు ఎంవి. సుధారాణి, ఈ.ఏడుకొండలు, టి.ఏడుకొండలు,వెంకటయ్య , సిబ్బంది,నిర్మల, భవాని, లక్ష్మమ్మ, శ్రీను, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
అత్యవసర పరిస్థితులను ధైర్యంగా సమన్వయంతో ఎదుర్కొని ప్రమాదాల నుంచి బయటపడాలని జిల్లా ఫైర్ ఆఫీసర్ కృష్ణారెడ్డి అన్నారు.మంగళవారం ఇమాంపేట మోడల్ స్కూల్ సమీపంలో ఐవోసీఎల్, హెచ్‌పీసీఎల్, గెయిల్, పీఐఎల్ సంస్థలు జిల్లా అధికారుల సమక్షంలో సిబ్బందితో ఏర్పాటు చేసిన మాక్ డ్రిల్ అనంతరం మాట్లాడారు.పైప్ లైన్ రైట్ ఆఫ్ వే లో ఏర్పడిన అత్యవసర పరిస్థితులను ఎదుర్కునేందుకు నిర్వహించిన మాక్ డ్రిల్‌ను అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ జనార్ధన్ రెడ్డి, డీఎస్పీ నర్సింహాచారి, ఐవోసీఎల్, హెచ్‌పీసీఎల్, గెయిల్, పీఐఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.






## టీబి రహిత మండలం గా మార్చేందుకు కృషి

### మర్రిగూడ మండల వైద్య అధికారి డాక్టర్ శాలిని

**మర్రిగూడ, నవంబర్18(జనంసాక్షి)**
టిబి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మర్రిగూడ పీ.హెచ్.సి డాక్టర్ శాలిని మరియు స్థానిక ఎస్సై మునగాల కృష్ణారెడ్డి కోరారు. జిల్లా క్షయ నివారణ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం మంగళవారం మర్రిగూడ మండల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి, పోలీసు సిబ్బందికి స్క్రీనింగ్,చెస్ట్ ఎక్రే, రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ముఖ్యంగా బీపీ, షుగర్, పోస్ట్ కోవిడ్ వారు, టీబీ పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శాలిని మేడం, ఎస్ టి ఎస్ సైదులు,టీబీ నోడల్ సూపర్వైజర్ జె ప్రేమ్ కుమార్, ఎల్.టి బాల నాగరాజు , ఎక్రే టెక్నీషియన్ ఎం.డి అజీజ్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



రహదారులపై ప్రమాదకరంగా ఉన్నటువంటి ప్రమాద స్థలాల వద్ద ప్రమాదాలు జరగకుండా అధికారులు ప్రమాద సూచిక బోర్డులు, రేడియం స్టిక్కర్స్ బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఏఎస్పీ మౌనిక అన్నారు. మంగళవారం ఆమె నేషనల్ హైవే, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పట్టణంలోని చౌరస్తా సెంటర్ వద్ద ప్రమాదకరంగా ఉన్నటువంటి రింగ్ డివైడర్ ను ఆయా రూట్లల్లో ఉన్నటువంటి రహదారుల మూలమలుపులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వారివెంట నేషనల్ హైవే అథారిటీ ఏఈ సుష్మ, ఆర్ అండ్ బి డిఈ భాస్కర్, ఏఈ మధు, డి టి ఆర్ బి సిఐ ఆంజనేయులు, ఎస్ఐ అజ్మీర రమేష్ తదితరులున్నారు.

జనంసాక్షి ,కొండమల్లేపల్లి




# హాలియాలో ఘనంగా నషా ముక్త భారత్ అభియాన్ ర్యాలీ

## డ్రగ్స్ ముక్త భారత్‌గా తీర్చిదిద్దాలని ప్రతిజ్ఞ

**హాలియా, నవంబర్ 18 జనంసాక్షి:** హాలియా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిపారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల మేరకు దేశాన్ని మాదక ద్రవ్యాల బెడద నుండి దూరంగా ఉంచి "డ్రగ్స్ ముక్త భారత్"గా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ముందుగా మున్సిపల్ ఆఫీస్ నుండి హాలియా సెంటర్ వరకు మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఎస్ హెచ్ జీ ఆర్‌పీలు, టైం స్కూల్ విద్యార్థులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్ మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గా రెడ్డి మాట్లాడుతూ యువత భవిష్యత్తు దేశానికి వెన్నెముకలుగా నిలుస్తారని, ముఖ్యంగా 25 ఏండ్ల లోపు ఉన్న యువత డ్రగ్స్ బారిన పడకుండా సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ కొనుగోలు, అమ్మకం, వినియోగం, అక్రమ రవాణా వంటి అంశాలను గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పునరావాసం కోసం ప్రభుత్వం అందిస్తున్న టోల్ ఫ్రీ నంబర్ 14446 ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ రవికుమార్, టీ ఎం సీ పద్మ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ సరిత, రమాదేవి, జూనియర్ కాలేజీ లెక్చరర్లు, అంగన్వాడీ టీచర్స్, మున్సిపల్ సిబ్బంది, ఎస్ ఎచ్ జీ ఆర్‌పీలు, టైం స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



# సిరిపురం మార్కెట్లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## లారీల కొరతను నివారించాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి



**రామన్నపేట, నవంబర్ 18 (జనంసాక్షి):** సిరిపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిలిచిపోయిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి లారీల కొరతను నివారించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి డిమాండ్ేశారు. గత రెండు రోజులుగా లారీలు రాక 1400 బస్తాల ధాన్యం నిలిచిపోవడంతో రైతు సంఘం, సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన చేసి రైతులతో మాట్లాడి సమస్య అడిగి తెలుసుకుని అనంతరం మాట్లాడుతూ నెల15 రోజులుగా రైతులు మార్కెట్లో ధాన్యం పోసి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇంకా 60 ధాన్యం రాశులు ఉన్నవని రబి సీజన్ ప్రారంభం కావడంతో రైతులు ఓవైపు దున్నకాలు మొదలుపెట్టి మరోవైపు మార్కెట్లలో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ధాన్యం అమ్ముడుపోక చేతిలోకి డబ్బులు రాక పెట్టుబడులకు ఇబ్బంది అవుతుందని వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి లారీల కొరతను నివారించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేయగానే రైతుకు ట్రక్ షీట్ ఇవ్వకుండా రైస్ మిల్లులో దించిన తరువాత ఇవ్వడంతో రెండు రోజులు ఆలస్యంగా దించడంతో తరుగుడు ఏర్పడి రైతులకు కోత విధిస్తున్నారన్నారు. సివిల్ సప్లై డిఎం తో ఫోన్లో సంప్రదించి విన్నవించగా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బలుగూరి అంజయ్య, మాజీ ఎంపిటిసి బడుగు రమేష్, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, నాయకులు దోమలపల్లి నరసింహ, దాడి మల్లారెడ్డి, కట్ట లక్ష్మా రెడ్డి, మార్తా భూపాల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు



**కనగల్, నవంబర్ 18 (జనంసాక్షి)** నల్లగొండ-దేవరకొండ ప్రధాన రహదారి కనగల్ హై లెవెల్ బ్రిడ్జి మార్గ మధ్యలో రోడ్డు గుంతలు గుంతలు గా మారి ప్రతిరోజు ఏదో ఒక వాహన ప్రమాదం జరుగు తుండడం తో సీఐ కె ఆదిరెడ్డి ఆధ్వర్యంలో కనగల్ పోలీసులు ముందుకు వచ్చిసహాయక చర్యలు చేపట్టి గుంతలను సిమెంట్ కంకరతో పూడ్చడం జరిగింది. ఈ చర్యల ద్వారా ప్రమాదాలను నిల్వరించడమే కాకుండా ప్రయాణికుల వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు చండూరు సిఐ ఆదిరెడ్డి తెలిపారు. అనంతరం ఆటోలలో పరిమితికి మించి ప్రజలను ఎక్కించినట్లయితే పట్టుబడిన ఆటోలను సీజ్ చేయడమే కాకుండా ఆటో ఆర్ సి ని రద్దు చేయడం తోపాటు డ్రైవర్ పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నషా బుక్తి భారత్‌అభియాన్ ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కనగల్ మోడల్ స్కూల్లో, గంజాయి, ఇతర మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు, గంజాయి లాంటి ముత్తు పదార్థాలు రవాణా గురించి సమాచారం తెలియ పరిచిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కే రాజీవ్ రెడ్డి, కానిస్టేబుల్ వెంకట్, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# పార్టీలు వేరైనా రైతులంతా ఒక్కటే

## భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా విశ్రాంత ఉద్యోగుల సమావేశం జిల్లా అధ్యక్షుడు పోకల యాదగిరి



**భువనగిరి, నవంబర్,18 (జనంసాక్షి)** భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా విశ్రాంత ఉద్యోగుల సమావేశం జరిగినది. ఈ సమావేశమునకు జిల్లా అధ్యక్షుడు పోకల యాదగిరి అధ్యక్షుడు వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్యాల వెంకట రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న సందర్భంలో పార్టీలకతీతంగా పార్టీలు వేరైనా రైతులంతా ఒక్కటే అనే నినాదం తో భారతీయ కిసాన్ పనిచేస్తుందని, రైతులు పండించిన పంటల కన్నీటికి లాభసాటితర కల్పించాలని తెలియజేశారు. వ్యవసాయము సంక్షోభంలో లేదని రైతు మాత్రమే సంక్షోభంలో ఉన్నాడని తెలిపారు. రైతులందరిని సంఘటిత పరిచి వారి సమస్యలను వారే పరిష్కరించుకునే విధంగా హర్ కిసాన్ హమారా నేత హై పద్ధతిలో భారతీయ కిసాన్ సంఘ్ పనిచేస్తున్నదని రైతాంగ సమస్యలు విద్యుత్తు, మార్కెటింగ్, విత్తనాలు మొదలగు సమస్యల మీద భువనగిరి జిల్లాలో సంబంధిత అధికారులు కలుస్తూ అట్టి సమస్యలను పరిష్కరిస్తున్నదని తెలిపారు పాలఉత్పత్తికి సరిపడే ధర ప్రభుత్వం ఇవ్వడం లేదని మూడు నెలల నుండి బిల్లులు కూడా చెల్లించడం లేదని వెంటనే చెల్లించాలని ధరను పెంచాలని ఈ సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సంఘటన మంత్రి దోనూరి రాము మాట్లాడుతూ సమస్యలతో రైతులు ఇబ్బంది పడుతున్నా రని విద్యావంతులము మనమందరం రైతులకు అండగా ఉండి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడానికి అండగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాటం అయిలేష్ కుమార్, ఉపాధ్యక్షులు దంతూరి కుమారస్వామి, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. తదనంతరం జిల్లా సలహా నూతనకమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నా రెడ్డి రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా కొంగరి రవీందర్, పడాల రవీందర్, కార్యదర్శిగా సత్యనారాయణ రెడ్డి లను ఎన్నుకున్నారు.

# డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన కార్యక్రమం




**హుజూర్ నగర్, నవంబర్ 18 (జనంసాక్షి):** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్ జి. శ్రీను అధ్యక్షతన డ్రగ్స్ నిర్మూలనపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజూర్ నగర్ ఎస్సై బండి మోహన్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, ఆల్కహాలకు విద్యార్థి దశలో బానిసలు అయితే జీవితం నాశనం అవుతుందని, విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని కష్టపడి చదివి మంచి పౌరులుగా రాణించాలన్నారు. డ్రగ్స్, గంజాయి ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలు తమ పరిసరాలలో గుర్తించినట్లయితే 100 కు లేదా 1930 కి గాని తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థుల చేత డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో తమ వంతు పాత్ర పోషిస్తామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బలరాం రెడ్డి, కళాశాల సీనియర్ అద్యాపకులు బ్రహ్మాచారి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారావు, నాగుల్ మీరా, రమణారెడ్డి, సూరారెడ్డి, శోభారాణి, ఉపేంద్ర, హరుణ్ , జ్యోతి, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.